RNI-TELTEL/2017/72695

6 నవంబర్ 2022

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :248

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in


Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను...

శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.8142325167

# మునుగోడు ఫలితం నేడే

- ఉపఎన్నిక కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
- నల్లగొండ ఆర్జాలబావిలో భారీ బందోబస్తు
- ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు మొదలు
- తొలుత పోస్టల్ బ్యాలెట్.. తర్వాత ఈవీఎంలు
- 15 రౌండ్లు.. ఒక్కో రౌండ్‌లో 21 టేబుళ్లు
- ఐదు పోలింగ్ స్టేషన్ల వీవీప్యాట్లు లెక్కింపు




**నల్లగొండ(శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నికలో విజేత ఎవరో నేడు తేలిపోనున్నది. ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్నది. ఇందుకోసం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్జాలబావి వద్ద ఉన్న గిడ్డంగులశాఖ గోడౌన్‌లో లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. విశాలమైన కౌంటింగ్ హాల్‌లో మొత్తం 21 టేబుళ్లపై ఏకకాలంలో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మొత్తం 298 పోలింగ్ కేంద్రాలు ఉన్న మునుగోడు నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 15 రౌండ్లలో పూర్తి కానుంది. మధ్యాహ్నం 12 గంటల వరకు లెక్కింపు పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు. మునుగోడు ఉపఎన్నికలు ఈనెల 3న జరగగా, రికార్డు స్థాయిలో 93.13శాతం పోలింగ్ నమోదైంది. 2,41,805 ఓట్లకుగాను మొత్తం 2,25,192 ఓట్లు పోలయ్యాయి.

ఈ ఓట్లకు అదనంగా 680 మంది పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకున్నారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌లను లెక్కిస్తారు. అనంతరం ఈవీఎంల ఓట్లను లెక్కించనున్నట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. రాష్ట్ర పరిశీలకులు, అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో ఉదయం 7.30గంటలకు స్ట్రాంగ్‌రూం ఓపెన్ చేసి ఈవీఎంలను లెక్కింపు హాల్‌కు తరలిస్తారని ఆయన వివరించారు. ప్రతి రౌండ్‌లో ఓట్ల లెక్కింపులో భాగంగా.. రెండు పోలింగ్‌స్టేషన్ల ఓట్ల లెక్కింపును ఎన్నికల పరిశీలకుడు క్రాస్‌చెక్ చేస్తారని తెలిపారు. ఈవీఎం ఓట్ల లెక్కింపు అనంతరం ఏవైనా ఐదు పోలింగ్ స్టేషన్ల వీవీప్యాట్ ఓట్లను లెక్కిస్తారు. వీవీ ప్యాట్ ఓట్లు ఈవీఎంల ఓట్ల లెక్కింపుతో సరిపోయాయో లేదో పరిశీలకుడు చెక్ చేస్తారని వికాస్‌రాజ్ వివరించారు. ఓట్ల లెక్కింపు కోసం వందమంది సిబ్బందిని, వారికి సహాయకులుగా, ఇతర అవసరాల కోసం మరో 150మందిని నియమించారు.

**టీఆర్ఎస్‌దే గెలుపు అని తేల్చేసిన ఎగ్జిట్‌పోల్స్**

మునుగోడు ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుస్తారంటూ దాదాపుగా అన్ని సర్వేలు ప్రకటించాయి. ఈ నెల 3న పోలింగ్ ముగిసిన అనంతరం వివిధ సంస్థలు తమ అంచనాలను ప్రకటించాయి. అన్నింటిలోనూ టీఆర్ఎస్ ముందుండగా.. రెండోస్థానం కోసమే కాంగ్రెస్, బీజేపీలు పోరాడుతున్నాయని పలు సంస్థలు తమ ఎగ్జిట్‌పోల్స్‌లో వెల్లడించాయి.



## రామగుండంలో లక్ష మందితో బీజేపీ సభ

హైదరాబాద్: ఈ నెల 12 న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో పర్యటించనున్నారు. రామగుండంలో పర్యటించనున్న మోదీ.. ఎరువుల కర్మాగారాన్ని జాతికి అంకితం చేయనున్నారు. కాగా అదే రోజు లక్ష మందితో రామగుండంలో బీజేపీ సభను నిర్వహిస్తున్నామని, ఈ సభకు మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. మోడీ సభకు సంబంధించిన ఏర్పాట్లపై సంజయ్ పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

వివరాలు 2లో..



## ఈతకు వెళ్లి ఆరుగురు మృతి

రువులో మునిగి ఐదుగురు విద్యార్థులు మృతి...
కాపాడబోయి ఉపాధ్యాయుడు కూడా మృతి

- మేడ్చల్ జిల్లాలో విషాద ఘటన
- సరదాగా ఈత కొట్టేందుకు చెరువులో దిగిన విద్యార్థులు
- లోతుకు వెళ్లి మునిగిపోయిన వైనం
- ఉపాధ్యాయుడ్ని అప్రమత్తం చేసిన ఇతర విద్యార్థులు
- ఈత రాక ఉపాధ్యాయుడు సైతం మునక

వివరాలు 2లో..



## బీజేపీ అంటే సుస్థిరత, అభివృద్ధి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మంచు రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్ లో ఎన్నికల వేడి రాజుకుంది. బీజేపీ,కాంగ్రెస్,ఆమ్ ఆద్మీ పార్టీలు హెూరాహెూరీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. మండి జిల్లాలోని సుందర్ నగర్ లో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రధాని మోడీ పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో రెండోసారి బీజేపీ అధికారంలోకి రావాలని

వివరాలు 2లో..

## సింగరేణి కార్మికులను కేసీఆర్ మోసం చేసిండు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఒక్క హామీని కూడా నిలబెట్టుకోని సీఎం తెలంగాణకు అవసరమా అని వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల కేసీఆర్ పై మండిపడ్డారు. ప్రజా ప్రస్థానం యాత్రలో భాగంగా షర్మిల మంచిర్యాల జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన

వివరాలు 2లో..




## కేసీఆర్ ఓట్ల కోసమే సంక్షేమ పథకాలను అమలు చేస్తడు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లాగా కొను గోలు చేసిన సీఎం కేసీఆర్ ప్రజాస్వా మ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదం గా ఉందని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నా రు. నిండు అసెంబ్లీలో తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని పొగిడిన కేసీఆర్.. అదే

వివరాలు 2లో..

## ఏ చట్టం తీసుకొచ్చినా.. కేంద్రానికి టీఆర్ఎస్ మద్దతు ఇస్తోంది




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను తెలుసుకోకుం డా...వారి భూములను సీఎం కేసీఆర్ ప్రభుత్వం లాక్కొంటోం దని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ధరణి పోర్టల్ ఓపెన్ చేసి ఎవరి భూములు లాక్కోవాలని సీఎం కేసీఆర్ చూస్తుంటారని తెలిపారు. ఇద్దరు, ముగ్గురు వ్యక్తులకు దేశపు ఆస్తులను

వివరాలు 2లో..


## భారత్ అద్భుతమైన ఫలితాలను సాధిస్తుంది

- భారత్ ను అభివృద్ధి దిశగా తీసుకెళ్లే నైపుణ్యం భారతీయులకు ఉందన్న పుతిన్
- 150 కోట్ల మందితో భారత్ సమర్థవంతంగా ఉందని ప్రశంస
- ఇటీవలే మోదీపై కూడా ప్రశంసలు కురిపించిన పుతిన్



వివరాలు 2లో..

**మునుగోడు బైపోల్ రిజల్ట్‌పై జోరుగా బెట్టింగులు నడుస్తున్నాయి. పోలింగ్ రోజు చివరి మూడు గంటల్లో 20 శాతం ఓట్లు పోలవడంతో గెలుపోటములను అవే డిసైడ్ చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో చివరి మూడు గంటల పోలింగ్ పైనే పెద్ద ఎత్తున బెట్టింగ్ సాగుతోంది.**




## మునుగోడు బైపోల్ రిజల్ట్‌పై జోరుగా బెట్టింగులు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** :టీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల గెలుపుపై వేల నుంచి లక్షల్లో పందాలు కాస్తున్నారు. ఇందుకోసం బుకీలు ప్రత్యేకంగా ఏజెంట్లను నియమించుకున్నారు. ఐపీఎల్ తరహాలో వారిని రంగంలోకి దించి బెట్టింగులను ప్రోత్సహిస్తున్నారు. హైదరాబాద్‌లోని పలు హెూటళ్లలో రూమ్?లు అద్దెకు తీసుకొని బెట్టింగులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఏపీలోని గుంటూరు, విజయవాడ, వైజాగ్‌లో ఏజెంట్లను నియమించుకొని బెట్టింగ్

వివరాలు 2లో..

## పటిష్ఠంగా పోక్సో చట్టం అమలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చిన్నా రులపై లైంగిక దాడు లకు సంబం ధించి పోక్సో చట్టాన్ని మరింత పటిష్ఠం గా అమలు చేయడానికి వివిధ శాఖలు, న్యాయవ్యవస్థ సమన్వయంతో పనిచేయాలని హైకోర్టు ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ ఉజ్జల్

వివరాలు 2లో..

## నేటి స్టార్టప్‌లే.. రేపటి ఎంఎన్‌సీలు

- ఆవిష్కరణల్లో టీహబ్ రోల్ మాడల్
- కొత్త ఆవిష్కరణలే జీఎస్డీపీకి ఊతం
- టీ హబ్ 7వ వార్షికోత్సవంలో మంత్రి కే తారకరామారావు
- 17 సంస్థలకు అవార్డులు అందజేత

వివరాలు 2లో..




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నేటి అంకుర సంస్థలే రేపటి బహుళజాతి సంస్థలు అవుతాయని ఐటీ, పురపాలకశాఖల మంత్రి కే తారకరామారావు అన్నారు. కష్టపడి పనిచేస్తే గొప్ప స్థాయికి ఎదగటం అసాధ్యమేమీ కాదని తెలిపారు. ఆవిష్కరణలో దేశానికి రోల్ మాడల్‌గా టీ హబ్ నిలిచిందని చెప్పారు. అత్యంత ప్రభావం చూపేలా స్టార్టప్‌లను మరింత ప్రోత్సహించాలని సూచించారు. టీ హబ్ 7వ వార్షికోత్సవ

# భారత్ అద్భుతమైన ఫలితాలను సాధిస్తుంది

భారత్ పై, భారతీయులపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మరోసారి ప్రశంసల వర్షం కురిపించారు. 'భారత్ ను చూడండి. అంతర్జాతీయ స్థాయిలో భారత్ ను అభివృద్ధి దిశగా తీసుకెళ్లే నైపుణ్యం భారతీయులకు ఉంది. అభివృద్ధిలో భారత్ కచ్చితంగా అద్భుతమైన ఫలితాలను సాధిస్తుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. 150 కోట్ల మంది ప్రజలతో భారత్ సమర్థవంతంగా ఉంది' అని కొనియాడారు. రష్యా ఐక్యతా దినోత్సవం సందర్భంగా మాస్కోలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత వారం కూడా ప్రధాని మోదీపై పుతిన్ ప్రశంసల జల్లు కురిపించారు. మోదీ గొప్ప దేశ భక్తుడని కితాబునిచ్చారు. మోదీ స్వతంత్ర విదేశాంగ విధానంతో భారత్ ఎంతో సాధించిందని చెప్పారు. భవిష్యత్తు భారత్ దే అని వ్యాఖ్యానించారు. వచ్చే వారం భారత విదేశాంగ మంత్రి జైశంకర్ రష్యాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పుతిన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ తో జైశంకర్ ద్వైపాక్షిక భేటీలో పాల్గొననున్నారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక సహకారంపై వీరు చర్చించనున్నారు.

## ఈతకు వెళ్లి ఆరుగురు మృతి

**హైదరాబాద్ :** మేడ్చల్ జిల్లా మల్కారం వద్ద తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. ఎర్రకుంట చెరువులో మునిగిపోయి ఆరుగురు మృత్యువాత పడ్డారు. వారిలో ఐదుగురు విద్యార్థులు కాగా, మరొకరు ఉపాధ్యాయుడు. మరణించిన విద్యార్థులు 14 ఏళ్ల లోపు వారు. వీరంతా అంబర్ పేటలోని ఓ మదరసాకు చెందిన విద్యార్థులు. తమ ఉపాధ్యాయుడి బంధువు ఇంట ఫంక్షన్ లో పాల్గొనేందుకు మ ల్కారం వచ్చారు. స్థానికంగా చెరువు ఉండడంతో ఈత కొట్టేం దుకు ఆసక్తి చూపించారు. అయితే నీటిలో దిగిన కాసేపటికే విద్యార్థులు మునిగిపోయారు. ఒడ్డున ఉన్న ఇతర విద్యార్థులు ఇది గమనించి తమ ఉపాధ్యాయుడిని అప్రమత్తం చేశారు. అయితే మునిగిపోతున్న విద్యార్థులను కాపాడేందుకు చెరువులో దిగి ఉపాధ్యాయుడు కూడా మృతి చెందాడు. విద్యార్థులు చెరువు మధ్యలోకి వెళ్లడంతో అక్కడ లోతు ఎక్కువగా ఉన్నందున ఈత కొట్టలేక మునిగిపోయినట్టు తెలుస్తోంది. ఈ మేరకు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో మృతుల కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి.

## బీజేపీ అంటే సుస్థిరత, అభివృద్ధి

-మొదటి పేజి తరువాయి

ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్ ప్రజలు వేసే ప్రతి ఒక్క ఓటు రాబోయే 25 ఏండ్లలో జరగాల్సిన అభివృద్ధికి దిక్సూచిలా నిలుస్తుందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందాలన్నా, సుస్థిర ప్రభుత్వం రావాలన్నా బీజేపీని మళ్లీ గెలిపించాలని కోరారు. బీజేపీ అంటే సుస్థిరత, సేవా భావం, సమానత్వానికి మారుపేరు అని మోడీ వ్యాఖ్యానించారు. హిమాచల్ ప్రదేశ్ లో ఈ నెల 12న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## పటిష్ఠంగా పోక్సో చట్టం అమలు

-మొదటి పేజి తరువాయి

భూయాన్ పేర్కొన్నారు. పోక్సో చట్టంపై శనివారం తెలంగాణ జ్యుడిషియల్ అకాడమీ నిర్వహించిన సదస్సును ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించి కీలకోపన్యాసం చేశారు. పోక్సో చట్టాన్ని మరింత కఠినతరం చేయడం ద్వారా మహిళలు, పిల్లలకు భద్రత ఏర్పడుతుందని చెప్పారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ మాట్లాడుతూ పోక్సో చట్టం అమలులో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచిందని, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి 40 మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకొంటున్నట్టు పేర్కొన్నారు. చట్టం అమలుపై ప్రభుత్వ కృషిని పలువురు న్యాయమూర్తులు ప్రశంసించారని గుర్తు చేశారు. డీజీపీ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు, పిల్లల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నదని, అదనపు డీజీ నేతృత్వంలో మహిళా భద్రతా విభాగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రత్యేకంగా షీటీమ్‌లు, భరోసా కేంద్రాలతో బాధిత కుటుంబాలకు, పిల్లలకు వెంటనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకొంటున్నామన్నారు. ఈ సదస్సులో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ షమీమ్ అక్తర్, జస్టిస్ వినోద్‌కుమార్, జస్టిస్ అభిషేక్‌రెడ్డి, జస్టిస్ రాధారాణి, జస్టిస్ నంద, అదనపు డీజీ స్వాతిలక్రా, మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శి దివ్యాదేవరాజన్, న్యాయశాఖ కార్యదర్శి ఎన్ నర్సింగరావు, జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ తిరుమలాదేవి, సుజన, పలువురు సీనియర్ న్యాయ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## మునుగోడు బైపోల్ రిజల్ట్‌పై జోరుగా బెట్టింగులు

-మొదటి పేజి తరువాయి

నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పోలింగ్?కు 48 గంటల ముందు నుంచి బెట్టింగులు ఊపందుకున్నాయి. పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు నమోదవుతున్న పోలింగ్ శాతాన్ని బట్టి బెట్టింగులు నిర్వహించారు. సాయంత్రం 5 గంటల వరకు బెట్టింగులు ఒకస్థాయిలో ఉండగా .. ఆతర్వాత మూడు రెట్లు అదనంగా బెట్టింగ్ సాగినట్లు తెలుస్తోంది. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఇంచార్జులుగా ఉన్న గ్రామాల్లో ఎవరికి లీడ్ వస్తుంది ? ఈటల రాజేందర్ అత్తగారి ఊరిలో ఏ పార్టీకి ఎక్కువ ఓట్లు వస్తాయి ? అనే దానిపై జోరుగా బెట్టింగ్ నడిచినట్లు సమాచారం.

మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ వైపే మొగ్గు ఉందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. అయితే సాయంత్రం 5 గంటల వరకు ట్రెండ్ ఒకలా ఉంటే ... ఆ తర్వాత అసలు కథ మొదలైనట్లు చెబుతున్నారు. సాయంత్రం వరకు గెలుపు ధీమాలో ఉన్న అధికార పార్టీ చివరి మూడు గంటల్లో నమోదైన పోలింగ్ ఎవరికి లాభిస్తుందని లెక్కలేస్తోంది. కాగా రేపు ఉపఎన్నిక కౌంటింగ్ జరగనుంది.

## కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద వివేక్ వెంకటస్వామిని అడ్డుకున్న పోలీసులు

కమాండ్ కంట్రోల్ సెంటర్ ముట్టడి సందర్భంగా బీజేపీ నేతల అరెస్టులు కొనసాగుతున్నాయి. ఉదయం నుంచే బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు హౌస్ అరెస్టు చేస్తున్నారు. కంట్రోల్ సెంటర్ కి వచ్చే మార్గాల్లో పోలీసులు చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12 కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామిని పోలీసులు అడ్డుకున్నారు. రామగుండంలో మోడీ టూర్ ఏర్పాట్లకు వెళ్తున్నానని చెప్పినా వినకుండా.. పోలీసులు వివేక్ వెంకటస్వామితో వాగ్వాదానికి దిగారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ బండ కార్తీకలను అరెస్ట్ చేసి పోలీసులు పీఎస్ కు తరలించారు.

# కేసీఆర్ ఓట్ల కోసమే సంక్షేమ పథకాలను అమలు చేస్తడు

-మొదటి పేజి తరువాయి

అసెంబ్లీలో కాంగ్రెస్‌ను ఖతం పట్టించారని మండిపడ్డారు. 2014లో టిడిపి ఎమ్మెల్యేను చేర్చుకుని మంత్రి పదవి ఇవ్వలేదా అని ప్రశ్నించారు. 2018లో కాంగ్రెస్ ఎమ్మెల్యేను చేర్చుకుని మంత్రి పదవి కట్టబెట్టింది నిజం కాదా అన్నారు. ఏ ఎమ్మెల్యేను కూడా రాజీనామా చేయించకుండా పార్టీలో అక్రమంగా చేర్చుకున్న కేసీఆర్..ప్రజాస్వామ్యంపై ప్రేమ ఒలకపోస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మీడియాను అభ్యర్థించారని..అసలు..మీడియా, మీడియా ప్రతినిధుల మీద దాడి చేసింది కేసీఆర్ కాదా ? అన్నారు. వ్యతిరేకంగా వార్తలు రాసిన ఛానళ్లను కొనుగోలు చేయలేదా అని ప్రశ్నించారు. చట్టాలను చట్టుబండలు చేసి..చట్టాలను కాపాడాల్సిన అధికారులను బానిసలు చేసుకుని..ప్రజాస్వామ్యాన్ని అగౌరపర్చిన వ్యక్తి కేసీఆర్ అని మండిపడ్డారు.

**కేసీఆర్‌పై ఓటుకు నోటు కేసు పెట్టాలి...**

గతంలో రేవంత్ రెడ్డిపై ఓటుకు నోటు కేసు పెట్టిన కేసీఆర్?పై కూడా ఓటుకు నోటు కేసు పెట్టాలని ఈటల రాజేందర్ అన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓటుకు రూ. 6వేల చొప్పున టీఆర్ఎస్ పంపిణీ చేసిందన్నారు. తమకు టీఆర్ఎస్సే డబ్బులు ఇచ్చిందని ఓటర్లే వెల్లడించారన్నారు. ఇది ఓటుకు నోటు కేసు కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలపై ఓటుకు నోటు కేసు పెట్టాలన్నారు. ఓటుకు అమ్ముడుపోవద్దు..డబ్బులు తీసుకుని ఓటు అమ్ముకోవద్దని మునుగోడులో ఫ్లెక్సీలు కట్టిన టీఆర్ఎస్...ప్రజలు డబ్బులు పంపిణీ చేయలేదా అన్నారు.

**ప్రేమతో పథకాలు ఇవ్వడు..**

సీఎం కేసీఆర్ ఎప్పుడు కూడా ప్రజలపై ప్రేమతో సంక్షేమ పథకాలు అమలు చేయడని ఈటల రాజేందర్ తెలిపారు. ఓట్ల సమయంలో పథకాలను ప్రకటిస్తారని..ఓట్లు అయిపోయాక..వాటిని అమలు చేయడన్నారు. హుజురాబాద్ ఎన్నికల సమయంలో తీసుకొచ్చిన దళితబంధు పథకాన్ని ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. 2014 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో...2018 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎన్ని అమలు చేశారో..కేసీఆర్ చెప్పాలన్నారు.

# సింగరేణి కార్మికులను కేసీఆర్ మోసం చేసిండు

-మొదటి పేజి తరువాయి

ఏ ఒక్క హామీని కూడా సీఎం కేసీఆర్ నెరవేర్చలేదని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలో వైఎస్ఆర్ చేపట్టిన తమ్మిడిహట్టి, వార్ధా ప్రాజెక్టులను కావాలనే కేసీఆర్ పూర్తి చేయలేదని విమర్శించారు. ఆ ప్రాజెక్టులు పూర్తి చేసుంటే లక్షల ఎకరాల్లో సాగునీరు అంది రైతులు బాగుపడేవారి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ను రీడిజైన్ చేసి జిల్లాకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. సింగరేణిలో ఓపెన్ కాస్ట్ బంద్ చేసి అండర్ గ్రౌండ్ బొగ్గు బావులు తవ్వుతామని ఇచ్చిన మాటను కేసీఆర్ తప్పారని ఫైర్ అయ్యారు. సింగరేణి కార్మికులకు వైఎస్ఆర్ ఇళ్ల పట్టాలు ఇచ్చారని, రూ.10 లక్షలతో ఇళ్లు కట్టిస్తానన్న సీఎం కేసీఆర్ ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోడు భూములకు పట్టాలడిగితే మహిళలు అని కూడా చూడకుండా జైల్లో పెట్టారని మండిపడ్డారు. ఆనాడు సీఎంగా ఉన్న వైఎస్ఆర్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాకు పెద్దపీట వేశారని చెప్పారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా 2 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించారని గుర్తు చేశారు. తమ పార్టీని ఆదరిస్తే వైఎస్ఆర్ సంక్షేమ పాలనను తిరిగి తీసుకొస్తామని షర్మిల స్పష్టం చేశారు.

## నిజాం కాలేజీలో ఉద్రిక్తత, పలువురు విద్యార్థులు అరెస్ట్



**హైదరాబాద్ :** బషీర్ బాగ్ లోని నిజాం కాలేజీలో ఉద్రిక్తత నెలకొంది. తమ సమస్యను పరిష్కరించాలంటూ ప్రిన్సిపాల్ చాంబర్ లో నిరసనకు దిగిన విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. నూతనంగా నిర్మించిన హాస్టల్ ను అండర్ గ్రాడ్యుయేట్ గర్ల్స్ కు కేటాయించాలంటూ.. చాంబర్ లో ప్రిన్సిపాల్ ను కలిసి విద్యార్థులు అడిగారు. అయితే నూతనంగా నిర్మించిన హాస్టల్ ను పీజీ విద్యార్థులకు కేటాయించాలని వీసీ తమకు ఆర్డర్స్ ఇచ్చారని ప్రిన్సిపాల్ చెప్పడంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలని, తమకు నూతనంగా నిర్మించిన హాస్టల్ ను కేటాయించాలని వేడుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన తమకు హాస్టల్ కేటాయించాలని ప్రిన్సిపాల్ ను కోరారు. ఈ క్రమంలోనే ప్రిన్సిపాల్ చాంబర్ లో విద్యార్థులు బైఠాయించి నిరసన తెలిపారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే నిజాం కాలేజీకి వెళ్లారు. ప్రిన్సిపాల్ చాంబర్ లో నిరసనకు దిగిన విద్యార్థులను అడ్డుకుని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించారు. తమను అరెస్ట్ చేయడాన్ని కొందరు విద్యార్థులు తప్పుపట్టారు. తాము ఏ తప్పు చేశామని అరెస్ట్ చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే పోలీసులకు విద్యార్థుల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. దీంతో కొందరు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పలువురు విద్యార్థులను అరెస్ట్ చేసి, రాంగోపాల్ పేట స్టేషన్ కు తరలించారు. మరోవైపు కొందరు పోలీసులు తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరుతున్న తమను అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కొంతమంది విద్యార్థులపై పోలీసులు చెయ్యి చేసుకున్నారని తెలుస్తోంది.

# ఏ చట్టం తీసుకొచ్చినా.. కేంద్రానికి టీఆర్ఎస్ మద్దతు ఇస్తోంది

-మొదటి పేజి తరువాయి

కేంద్రం ధార పోస్తోందని తెలిపారు. లోక్ సభలో బీజేపీ ఏ చట్టం తీసుకొచ్చినా.. టీఆర్ఎస్ సభ్యులు మద్దతిస్తారని.. వ్యవసాయ చట్టాలను ప్రతిపక్షాలు వ్యతిరేకించినా.. సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ ఎంపీలు మద్దతిచ్చారని గుర్తు చేశారు. సమాజంలో ఇబ్బందులు పడుతున్న వర్గాలు గొంతెత్తాలనే లక్ష్యంతో తాము పాదయాత్ర చేస్తున్నామన్నారు. నిరుద్యోగం, విద్వేషం వంటి వాటికి వ్యతిరేకంగా భారత్ జోడో యాత్రలో కలిసికట్టుగా నడుస్తున్నామన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు 25 కిలోమీటర్లు నడిచినా.. అలసట కనిపించడం లేదన్నారు. ఇందుకు కారణం ప్రజల ఆప్యాయత, ప్రేమేనన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర శనివారం ఉదయం చౌకూరు నుంచి ప్రారంభమైంది. ఆంథోల్, జోగిపేట, అన్నసాగర్ మీదుగా యాత్ర కొనసాగింది. ఉదయం 10 గంటలకు జోగిపేటలోని దనంపల్లిలో బ్రేక్ ఇచ్చారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు పాదయాత్ర ప్రారంభమైంది. సాయంత్రం 7 గంటలకు గడి పెద్దాపూర్ వరకు పాదయాత్ర కొనసాగింది. అక్కడే రాహుల్ బస చేశారు. మొత్తం 25 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగింది.

# నేటి స్టార్టప్‌లే.. రేపటి ఎంఎన్‌సీలు

-మొదటి పేజి తరువాయి

వేడుకలను పురస్కరించుకొని రాయిదుర్గం నాలెడ్జ్ సిటీలోని టీ హబ్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన 17 స్టార్టప్‌లకు అవార్డులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరికొత్త ఆవిష్కరణలే దేశాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. అలాంటి స్టార్టప్‌లకు ప్రభుత్వమే మొదటి వినియోగదారుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అత్యుత్తమ ఆలోచనలతో ముందుకు వచ్చే స్టార్టప్‌లకు ప్రభుత్వమే కస్టమర్‌గా మారుతుందని తెలిపారు.

**ఐదేండ్లలో జీఎస్‌డీపీ డబుల్**

తెలంగాణ ప్రభుత్వం ఐటీ రంగానికి, సరికొత్త ఆవిష్కరణలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని మంత్రి కేటీఆర్ తెలిపారు. దేశంలోనే అత్యుత్తమైన రీతిలో ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు టీ హబ్‌ను ఏర్పాటుచేసినట్టు పేర్కొన్నారు. నూతన ఆవిష్కరణలు జీఎస్‌డీపీ పెరుగుదలకు ఊతమిస్తాయని తెలిపారు. నూతన ఆవిష్కరణలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మరో నాలుగు శాతం వృద్ధి నమోదయ్యే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణ జీఎస్‌డీపీ రూ.11.55 లక్షల కోట్ల చేరుకోగా, నాలుగైదేండ్లలో రూ.30 లక్షల కోట్లకు పెరుగుతుందని చెప్పారు. హైదరాబాద్‌ను మరో సిలికాన్ వ్యాలీగా మారుస్తామని అన్నారు. 'ప్రస్తుతం తెలంగాణలో ఆవిష్కరణలకు అత్యంత ప్రాధాన్యం ఉన్నది. గ్రామీణ స్థాయి నుంచి, పాఠశాల నుంచి కూడా వినూత్న ఆవిష్కరణలు పుట్టుకొస్తున్నాయి. స్టార్టప్‌లకు మంచి వాతావరణం ఉన్నది. ఆవిష్కరణల్లో మాకున్న నైపుణ్యాన్ని ఇతర రాష్ట్రాలకు అందిస్తున్నాం. గోవా ప్రభుత్వంతో ఒప్పందం కుదిరింది. మరో 8 రాష్ట్రాల్లోనూ టీ హబ్ సేవలందిస్తున్నది. ప్రభుత్వంతోపాటు కార్పొరేట్ సంస్థలు సైతం టీహబ్‌తో కలిసి పనిచేస్తున్నాయి' అని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలు కలిసి ప్రోత్సహిస్తే స్టార్టప్‌లు రేపటి ఎంఎన్‌సీలుగా మారుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్‌రంజన్, స్టార్టప్ నిపుణులు శ్రీనివాస్ కొల్లిపర, అను ఆచార్య, సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**స్టార్టప్‌లకు అవార్డులు**

తెలంగాణలో స్థాపించిన స్టార్టప్‌లలో వివిధ క్యాటగిరీల్లో 27 సంస్థలను అవార్డులకు ఎంపిక చేయగా, 17 సంస్థలకు మంత్రి కేటీఆర్ శనివారం అవార్డులు అందజేశారు. అవార్డులు పొందిన సంస్థల్లో ఇకిన్‌కేర్, సెల్లెస్టియల్ ఈ–మొబిలిటీ, టర్బోహైర్, స్మార్ట్ విన్నర్, పర్‌ఫెక్ట్ ఏ1, లెమ్మెబీ, మోనిత్ర, బ్లజ్, పర్సెప్టినె, స్కైరూట్ ఏరోస్పేస్, నీమాన్స్, రోడ్‌మెట్రిక్స్, స్టాన్‌ప్లస్, ఆన్‌వర్డ్ హెల్త్, పోర్టల్, ఏ క్రంచ్, మై మనీకర్మ, స్వాప్, అవర్‌ఫుడ్, బన్యన్ నేషన్, ఏవైరోస్, రోజ్గార్ కార్ట్, బ్లూకోపా, కన్‌స్ట్రక్షన్.ఏఐ, ఆర్‌ఏసీ ఎనర్జీ, ఎర్మిన్ ఆటోమేటివ్ ఉన్నాయి.

# రామగుండంలో లక్ష మందితో బీజేపీ సభ

-మొదటి పేజి తరువాయి

బండి సంజయ్ మాట్లాడారు.

నవంబర్ 12న మోడీ రామగుండంకు వస్తారని చెప్పారు. అక్కడ ఎరువుల కర్మగారాన్ని ప్రారంభించి జాతికి అంకితమిస్తారని, అనంతరం జాతినుద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. రూ.6120 కోట్లతో రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని పార్టీ నాయకులను కోరారు. దీనివల్ల తెలుగు రాష్ట్రాలతో సహా దక్షిణ భారతదేశంలోని పలు రాష్ట్రాల రైతులకు ఏ విధంగా మేలు జరుగుతుందో వివరించాలని చెప్పారు. మోడీ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని బండి సంజయ్ కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాల పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు దివంగత నేత కేఎం పాండు సార్ నాల్గవ వర్ధంతి...

## పాండు సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, నేతలు...

(కుత్బుల్లాపూర్/శుభ తెలంగాణ)కుత్బుల్లాపూర్ రాజకీయ పితామహులు, మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ శ్రీ కేఎం పాండు నాల్గవ వర్ధంతి సందర్భంగా శనివారం చింతల్ లోని కేఎం పాండు మార్గ్ లో ఉన్న కేఎం పాండు విగ్రహానికి ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అదే విధంగా పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలు,మహిళా నాయకురాలు, కార్యకర్తలు,అభిమానులు కేఎం పాండు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి ఎన్నో సేవలు అందించిన కేఎం పాండు లేని లోటు ఎన్నటికీ



తీర్చలేనిదని,నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పాటు పడ్డ మహనీయులు పాండు అని అన్నారు. వారి ఆశయాలు మన అందరికీ ఆచరణీయం అని,వారు నిర్దేశించిన మార్గాన్ని అనుసరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టులందరు సమస్యల పరిష్కారానికి కృషి

## దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్

(జోగులాంబ గద్వాల/శుభ తెలంగాణ )రాష్ట్ర వ్యాప్తంగా దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ అన్నారు. శనివారం పెబ్బేరు పట్టణంలో దళిత జర్నలిస్టుల ఫోరం సమావేశం నిర్వహించగా రాష్ట్ర అధ్యక్షుడుతోపాటు వనపర్తి జిల్లా అధ్యక్షుడు జనుంపల్లి ధనుష్, ఉపాధ్యక్షుడు రమేష్ లు హాజరయ్యారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెద్దిగారి స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు జాన్ మాట్లాడుతూ త్వరలో పెబ్బేరు ఉమ్మడి మండలాల నూతన కార్యవర్గ కమిటీని దళిత జర్నలిస్టుల సమక్షంలో ఎన్నిక చేయాలని పెబ్బేరు దళిత జర్నలిస్టులకు సూచించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శికి నియామక పత్రాన్ని అందజేశారు.



ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమన్న, సీనియర్ జర్నలిస్టులు విజయ్, రమేష్, రాములు, జర్నలిస్టులు మన్యం, నారాయణ, రామకృష్ణ, నందీశ్వర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ వైద్యురాలిని సన్మానించిన బండారి లక్ష్మా రెడ్డి..



(కాప్రా /శుభ తెలంగాణ)ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన వ్యక్తి అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి మూర్చ పోయాడు. ఆ సమయంలో పక్కనే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ మంజుల వాణి, మెడికల్ ఆఫీసర్ వెంటనే స్పందించి పోలీస్ స్టేషన్ దగ్గరకు వచ్చి ఆయనకు తగిన వైద్య చికిత్స అందించారు.ఆ వ్యక్తికి సకాలంలో వైద్య చికిత్స అందించడం వలన వెంటనే ఆ వ్యక్తి కోలుకున్నాడు. అక్కడే ఉన్న తెరాస సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి వైద్యురాలు డాక్టర్ మంజులవాణి చేసిన సేవలను కొనియాడి ఆమెను అభినందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత,బన్నాల ప్రవీణ్,ఆకుల మహేందర్,అన్య బాలకృష్ణ,బైరి నవీన్ గౌడ్,నేమూరి మహేష్ గౌడ్,మాస శేఖర్,జంపాల్ రెడ్డి,సుక్క కిరణ్,నిరంజన్ చారి, సాయి రాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన తెలంగాణ శెట్టి బలిజ నూతన సంక్షేమ సంఘం సభ్యులు...



(కుత్బుల్లాపూర్ /శుభ తెలంగాణ)తెలంగాణ శెట్టి బలిజ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ను కార్యవర్గ సభ్యులు కుత్బుల్లాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గుత్తుల మీరా కుమార్, జనరల్ సెక్రెటరీ కొప్పుశెట్టి వెంకటేశ్వర రావు, వైస్ ప్రెసిడెంట్ దూనబోయిన వీరవెంకట సత్యనారాయణ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# "క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో"ను ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే...

(కుత్బుల్లాపూర్/శుభ తెలంగాణ)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి ఆస్పిషియస్ లో ఏర్పాటు చేసిన 12వ ఎడిషన్ 'క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో'ను శనివారం మంత్రి మల్లారెడ్డి మరియు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు వివిధ సంస్థల అధినేతలు పాల్గొన్నారు.




# ఐకేపీ సెంటర్ను ప్రారంభించిన మంత్రి...



జనగామ జిల్లా,దేవరుప్పుల మండలం,సింగరాజుపల్లి గ్రామంలో ప్రాథమిక రైతు సేవా సహకార సంస్థ (పిఏసిఎస్సీ) అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , నీర్మాల గ్రామంలో ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సి. హెచ్.శివలింగయ్యతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులిఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజల సౌకర్యార్థం అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందనీ అందులో భాగంగానే 40 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ ద్వారా ఇంటి ఇంటికి మంచి నీళ్లు ఇచ్చిన మహానుభావుడు కేసీఆర్ అని రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతు వేదికలు, రైతు బంధు, ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. నిర్మలా గ్రామంలో 1కోటి 30 లక్షల రూపాయలు రైతు బందు ఇవ్వడం జరిగిందని అన్నారు. పేదింటి బిడ్డ కు పెండ్లి కి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా 10116౦00 రూపాయలు ఇస్తూ వారికి ఇంటికి పెద్ద దిక్కుగా ముఖ్య మంత్రి నిలిచారని చెప్పారు. సొంత స్థలం ఉంటే ఇల్లు నిర్మించుకోవడానికి వారికీ 3లక్షల రూపాయలు ఇవ్వబోతున్నాము అభయ హస్తం పథకం ద్వారా మహిళా లకు 2000 రూపాయలు పెన్షన్ ఇవ్వబోతున్నామని అన్నారు.12 కోట్ల రూపాయలుతో సింగరాజుపల్లి, నుండి జీడికల్ వరకు డబల్ రోడ్డు మంజూరు చేయడం జరిగిందనీ ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, రెవెన్యూ డివిజనల్ అధికారి మధు మోహన్,డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాం రెడ్డి, డిసిఓ కిరణ్ కుమార్, డిసిఎస్ఓ రోజా రాణీ, జడ్పీటిసి, పల్లా భార్గవి సుందర్ రాంరెడ్డి, ఎంపీపి బసవ సావిత్రి, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, డిఎం.సంధ్యారాణీ, తదితులున్నారు.

# మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు కరోన విపత్కర సమయంలో ఎందరికో వైద్య సేవలు అందించి గొప్ప మనసు చాటుకున్న డాక్టర్ లగిశెట్టి అశోక్ కుమార్ గారి పుట్టిన రోజు సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ , ఏం ఆర్ ఓ ఆఫీసు,ఇండస్ట్రియల్ ఏరియాలో యటా క్రాంతి కుమార్ గారి సహాకారం తో మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిలువ నీడ లేని నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది.యటా క్రాంతి క్రాంతి కుమార్ మేము సైతం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుంగ కౌశిక్ మాట్లాడుతూ పుట్టిన రోజు వేడుకలను నీరు పేదలకు వారికి తోచిన విధంగా సహాయం చేస్తూ జరుపుకోవడం చాలా గొప్ప విషయం అని ఎందరో నిరాశ్రయులు అన్నం లేక ఉండటానికి నివాసం లేక బస్టాండుల్లో ,రైల్వే స్టేషన్ లల్లో తల దాచుకుంటున్నారు..వారికి ఇలా తోచిన సహాయం చేసి గొప్ప మనసు చాటుకున్న అశోక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.మేము సైతం ఫౌండేషన్ సభ్యులు సన్నీ వివేక్ రాజు రాజేష్ పరిషి,రవి ,శ్రీకాంత్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు యూనివర్సిటీలను దేశంలో ఎందుకు అనుమతి ఇస్తున్నారో పాలకవర్గాలు స్పష్టం చేయాలి

## ప్రొఫెసర్ అనిల్ సద్గోపాల్




పి డి ఎస్ యు రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా రెండో రోజు విద్యా గోష్టిని ప్రతినిధుల సభలో నిర్వహించడం జరిగింది. ప్రతినిధుల సభను ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే స్వాగతోపన్యాసం చేస్తూ విప్లవ విద్యార్థి ఉద్యమాలకు పుట్టినిల్లు అయిన వరంగల్ నగరంలో పి డి ఎస్ యు రాష్ట్ర మహాసభలు నిర్వహించడం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైనదనిపి డి ఎస్ యు మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ మహాసభలో సమాజానికి ఉపయోగపడే చర్చలు జరిపి విద్యార్థులకు అండగా నిలవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు గిరిజనుల పోడు భూములు సర్వే చేసి పట్టాలు ఇవ్వాలి

- ఎఫ్ ఆర్ సి కమిటీ లో దరఖాస్తు చేసుకున్న పోడుభూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలి
- న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** అశ్వాపురం మండలం, కురవపల్లి కొత్తూరు ఆదివాసీ గిరిజనుల పోడు భూములను సమగ్రంగా సర్వే నిర్వహించి, ఎఫ్ ఆర్ సి కమిటీలలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలిచ్చి న్యాయం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యదర్శి మోరా రవి ఐటీడీఏ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం కురవపల్లి కొత్తూరు ఆదివాసి గిరిజనులతో కలిసి ఐటీడీఏ ఏపీవో హెచ్. డేవిడ్ రాజ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ.. ఎఫ్ ఆర్ సి కమిటీ లో దరఖాస్తు చేసుకున్న అన్ని భూములను సర్వే చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మోరా రవి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిజంగా పోడు భూముల సమస్య పరిష్కరించదలుచుకుంటే 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పెండింగ్ లో ఉన్న దరఖాస్తుదారులకు పట్టాలు ఇచ్చి , 1/70, పిసా, సుప్రీంకోర్టు సమతా తీర్పును, 2006 అటవీ హక్కుల చట్టం తో పాటు ఆదివాసీ చట్టాలను అమలు చేస్తే సరిపోతుందని అన్నారు. అయినప్పటికీ పోడు భూముల సమస్య పరిష్కారానికి ఇప్పటికైనా ఎఫ్ ఆర్ సి కమిటీకి దరఖాస్తు చేసుకున్న అన్ని భూములను పరిగణలోకి తీసుకొని సర్వే చేసి వాటికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే అర్హులైన పోడు సాగుదారులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు.



కురవపల్లి కొత్తూరు ఆదివాసి గిరిజనులకు సంబంధించిన పోడు భూములను, 2018లో ఐటీడీఏ అధికారుల ఆదేశాలతో రెవెన్యూ , ఫారెస్ట్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి, వారందరూ అర్హులేనని ఇచ్చిన రిపోర్టు ఆధారంగా, ఎఫ్ ఆర్ సి కమిటీ కి దరఖాస్తు చేసుకుని,అనుభవదారులుగా ఉన్న కురవపల్లి ఆదివాసి గిరిజనుల పోడు భూములు సర్వే చేసి పట్టా హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు బండ్ల వెంకటేశ్వర్లు, మండల నాయకులు పావురాల లాలయ్య, మలికంటి రాము, వంక రామయ్య, పాయం కృష్ణ, కనితి భూపతి , పైదా భద్రయ్య , సోందే గోపమ్మ, గొంది లక్ష్మి , తాటి వెంకటేశ్వర్లు, మెస్స భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐదు జిల్లాల షటిల్ బ్యాట్మెంటన్, ఆటల పోటీలను జయప్రదం చేయండి

- 5 జిల్లాల స్థాయి షటిల్ డబల్ టోర్నమెంట్ కరపత్రాలను ఇల్లందు శాసన సభ్యురాలు హరిప్రియ హరిసింగ్ నాయక్ చేతుల మీదుగా శనివారం నాడు ఆవిష్కరించడం జరిగింది.



థామస్.యువ షటిల్ క్లబ్ పెద్ద కిష్టాపురం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5 జిల్లాల స్థాయి షటిల్ డబల్ టోర్నమెంట్ కరపత్రాలను ఇల్లందు శాసన సభ్యురాలు హరిప్రియ హరిసింగ్ నాయక్ చేతుల మీదుగా శనివారం నాడు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ షటిల్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగావత్ అరుణ్ మహబూబాబాద్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ గార్ల మండల టిఆర్ఎస్ నాయకులు రెడ్డిమల్ల ఉమేష్ గౌడ్, యువకులు, వెంకటేష్ నాయక్ లచ్చు నాయక్ రమేష్ నాయక్ చరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నట్టు గంగావతి అరుణ్ నాయక్ తెలిపారు

## చైతన్య శర్మ కవిత్వం



**కొడకండ్ల** ప్రపంచం ఉండే వింతలో విచే చిరుజల్లులు లో ఉండే వజ్రం నవ్వు
సాహితి రూపం కోసం చూసే క్షణం
నా జీవితం లో ఒక వరం
అందుకే అందించాడు దేవుడు ని ప్రేమ సాగరం
చిరుజల్లులు వస్తుందని చిరునవ్వు ను ఆపేస్తామ ని చిన్ని చిన్ని కోరిక లలో ఉండే ఆనందని ని ఉహాలపే మలచి జీవితంలో నువ్వు సప్తస్వరాలుగా సాహిత్యం న్ని నాకు అందిచాలని చిన్ని ఆశ
అమ్మ చిరునవ్వు లో ని మాధుర్యం నీ ప్రేమ లోని చిలిపి తనం నా ఊహ లోని కలని నా ఊపిరి ఉన్న అంత కాలం ఉంటే నా జీవితం సంతోషమయం
చంద్రుడి లో ని చిరునవ్వు ఆకాశం లో విహరిస్తూ ఉంటే కొన్ని కోట్ల జన్మలు జీవించవచ్చు
ఆకాశం లో మేరిసె మేఘం నువ్వు ఐతే
ని చిన్ని చిన్ని నడకలో చినుకుని నేను ఆవుతా
ని జీవితం లో వచ్చే వడిదుడుకులలో సాహితి సారధిని సాహిత్యం గా మలిచి ప్రపంచన్ని కి అందిస్తా...!
నా ఆరాధ్య దేవత కు నేను ఇచ్చే కలల సాహిత్యం
గుక్క సాగరాన్ని వడగట్టి మంచి నీరు గా మారుస్తున్న కవిత్వం అంటే నాకు చాలా ఇష్టం .
గుండెపుడి చైతన్య శర్మ
ఫోన్ నెంబర్ 9603871143

## కరీం గూడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత మెడికల్ క్యాంపు





**మేడ్చల్ జిల్లా** మేడ్చల్ జిల్లా కీసర మండలం పరిధి లో కరీంగూడా గ్రామ పంచాయతీ వద్ద ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో, ట్రినిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ యొక్క క్యాంపు నందు బిపి, షుగర్, రక్త పరీక్షలు వివిధ రకాల అనారోగ్య సమస్యలు మరియు కంటి పరీక్షలు ఉచితముగా నిర్వహించారు. ఈ క్యాంప్ లో అధిక సంఖ్యలో మహిళలు, పురుషులు, మరియు వృద్ధులు వచ్చి పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మాట్లాడుతూ ఇలా కాలనీలలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడం ద్వారా పేద ప్రజలకు,వృద్ధులకు ఎంతో మేలు చేసిన వారు అవుతారని, ఈ సందర్భంగా ట్రినిటీ హాస్పిటల్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమం తమ కరీంగూడ లో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని,ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బస్తీవాసులు వచ్చి పరీక్షలు చేయించుకున్నందుకు ట్రినీటి హాస్పిటల్ డాక్టర్లకు,సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ కు కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు.

## హరిహర గ్రీన్ సిటీ కాలనీ వాసుల తాగునీటి సమస్యలు



**మేడ్చల్ జిల్లా** :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండల్ కరీంగూడ గ్రామం హరిహర గ్రీన్ సిటీ కాలనీ లో తాగునీటి సమస్య గురించి కాలనీవాసులు గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ కు విన్నవించుకోవడం జరిగింది. ఈ విషయం గా గ్రీన్ సిటీ కాలనీకి గత మూడు సంవత్సరాల నుండి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ( హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై సేవేరేజ్ బోర్డు ) ద్వారా కాలనీకి రావలసిన త్రాగునీరు రావడంలేదని, ఇక్కడి ప్రజలు నీళ్ల కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఇట్టి విషయమై సంబంధిత అధికారులు ఏ.ఈ.,డి.ఈ లకు సమస్యను విన్నవించడం జరిగిందని,కానీ ఉన్నతాధికారులు స్పందించడం లేదని వాపోయారు. మా ఊరి నుండి భువనగిరికి మంచినీటి పైపులైన్ వెళ్తున్నది, గ్రామం నుండి పైప్ లైన్ వెళ్లిన చూస్తూ ఊరుకోవడం జరుగుతుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే గ్రామస్తులం అందరం కలిసి ధర్నా చేయుటకు కూడా వెనుకాడమని తెలియజేశారు. కావున ఇట్టి విషయమై మేము తమకి విన్నవించుకున్నది ఏమనగా దయచేసి మా కాలానికి త్రాగునీరు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలియజేశారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ నీటి సమస్య తీర్చాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కి హరిహర గ్రీన్ సిటీ ద్వారా వినతి పత్రం సమర్పించడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పి సతీష్ రెడ్డి, ఉప అధ్యక్షుడు ఎస్ మధుసూదన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ బి వీరస్వామి, జాయింట్ సెక్రెటరీ రమేష్ గురు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్లకు గడువు పొడగింపు

**హయత్నగర్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఇ.శంకర్**

హయత్ నగర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు ఈ నెల 15 వరకు అపరాద రుసుం రూ.200లు చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్నప్రభ, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఇ.శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ యూనివర్సిటీ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజులు కూడా ఈనెల 15లోగా చెల్లించుకోవచ్చని పేర్కొన్నారు. 2016 సంవత్సరం (ఓల్డ్ బ్యాచ్) కంటే ముందు ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించుకోవాలని సూచించారు. ఆయా విద్యార్థులకు డిసెంబర్ 1 నుండి పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించారు.

## తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న దేవరకొండ ఎమ్మెల్యే,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్



తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దేవరకొండ శాసనసభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## కార్డెన్ సర్చ్ కార్యక్రమం నిర్వహణ

- ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు పట్టణంలో కార్డెన్ సెర్చ్ నిర్వహణ
- పట్టుబడ్డ పత్రాలు లేని పలు ద్విచక్ర వాహనాలు



**ఇల్లందు** : ఇల్లందు పట్టణంలో ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి నిర్వహణలో భాగంగా పట్టణంలోని 14,15 నెంబర్ వార్డులలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లందు పోలీసు వారు పలు వాహనాలను తనిఖీ చేసి పత్రాలు లేని రెండు ఆటోలను మరియు 50 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ పట్టణ, వార్డులలో అనుమానాస్పదంగా వ్యక్తులు ,వాహనాలు గానీ తెరాసపడిన వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలనితెలియపరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ, ఎస్ఐలు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు మరియు హెూంగార్డులు పాల్గొనడం జరిగింది.

## వంటా వార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



థామస్ .రాంపురం పాకాల యేటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని పాకాల యేటి వద్ద 6వ తేదీన జరిగే వంటా వార్పు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ రోజు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మద్దివంచ గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ రాంపురం పాకాల యేటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపిస్తామని ఎమ్మెల్యే,ఎంపీ, మంత్రులు, హామీలు ఇస్తున్నారే తప్ప హామీలను నిలబెట్టుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు అఖిల పక్షం ఆధ్వర్యంలో జరిగే వంటా వార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాగం రమేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ కట్టెభోయిన బిక్షమయ్య,భైరోజు శ్రీనివాస్,ఇలుటూరి వెంకన్న,పిచ్చయ్య,మంగయ్య,దాదెమియ్య,మేకపోతుల వెంకన్న,చౌకాల భిక్షం, ప్రవీణ్,శ్రీధర్,వెంకన్న,సర్వర్, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ వాసులతో కలసి కలెక్టర్ కు కృతజ్ఞతలు

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్** : ఎల్బీనగర్ నియోజకవర్గ ంలో ఎన్నో ఏళు గా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్, యుఎల్.సీ సమస్యలు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కృషితో పరిష్కారమైంది. ఈ జీఓను మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఇటీవల సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగన సభలో జారీ చేశారు. అందుకు సహకరించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,కాలనీవాసులతో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంపాపేట డివిజన్ సీనియర్ నాయకులు నల్ల రఘుమారెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డి, కాలనీ వాసులు చంద్రమోహన్ రెడ్డి, చంద్రమౌళి, దుర్గారెడ్డి, అంజిరెడ్డి, సాయిరాం, సత్తయ్య, జనార్దన్ రెడ్డి, నర్సిరెడ్డి, వసంత, ప్రకాష్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి, బలరాంరెడ్డి, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com